## నేపాల్‌లో రెండు మహీంద్రా కార్లు లాంచ్



భారతదేశంలో అమ్ముడవుతున్న మహీంద్రా బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ ఎలక్ట్రిక్ కారు నేపాల్‌లో లాంచ్ అయ్యాయి. %చీూ×పీూ% నేపాల్ మొబిలిటీ ఎక్స్‌పోలో కనిపించిన 6 ధర %చీ=% 57 లక్షలు (రూ. 35.66 లక్షలు), %శజుం 9వ% ధర దాదాపు %చీ=% 69 లక్షలు (రూ. 41 లక్షలు). సరికొత్త డిజైన్ కలిగిన మహీంద్రా కొత్త ఎలక్ట్రిక్ కార్లు.. లెవల్ 2ం అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్, పెట్ మోడ్‌తో డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, పవర్డ్ డ్రైవర్ సీటు, ఫ్రంట్ సీట్ వెంటిలేషన్, రికార్డర్ ఫంక్షన్‌తో 360-డిగ్రీ కెమెరా, డాల్బీ అట్మోస్‌తో 16-స్పీకర్ హర్మాన్ కార్డాన్ సౌండ్ సిస్టమ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ హెడ్-అప్ డిస్ప్లే వంటి ఫీచర్స్ పొందుతాయి.


www.asthram.com RNI : TGTEL/25/A1872

# సామాన్యుడి అస్త్రం


తెలుగు దినపత్రిక

సోమవారం
11 ఆగస్టు 2025
హైదరాబాద్

సంపుటి : 1 సంచిక : 15 పేజీలు : 08 వెల:2/-




- బౌద్ధనగర్, గంగుబాయి బస్తీ, రిలయన్స్ లైన్‌లలో డ్రైనేజీ నాలాల పరిశీలన
- మైత్రి వనం వద్ద నీరు నిలిచిపోవడంపై ఆరా..
- డ్రైనేజీ వ్యవస్థ మార్పు చేర్పులపై అధికారులకు సూచనలు
- ఏడో తరగతి బాలుడితో కలిసి బౌద్ధనగర్‌లో తిరిగిన రేవంత్
- వరద నీటితో ఇంట్లో పుస్తకాలు తడిచిపోయాయన్న జశ్వంత్
- ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్న సీఎం



# వరదను కట్టడి చేద్దాం

## భారీ పైపులతో కూడిన వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం
## హైదరాబాద్‌లోని అమీర్‌పేట, ఎస్సార్‌నగర్ ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన

హైదరాబాద్/అమీర్‌పేట

భారీ వర్షాలతో అతలాకుతలం అవుతున్న హైదరాబాద్‌లోని అమీర్‌పేట, ఎస్సార్‌నగర్‌ల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు. ఆయా ప్రాంతాలను వరద, ముంపు ముప్పు నుంచి తప్పించడానికి ప్రత్యేకంగా ట్రంక్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. బౌద్ధనగర్, గంగుబాయి బస్తీ, రిలయన్స్ లైన్‌లలో ఉన్న డ్రైనేజీ నాలాలను పరిశీలించారు. మైత్రి వనం వద్ద నీరు నిలిచిపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఆర్ నగర్ నుంచి బౌద్ధనగర్ వరకు ఉన్న మురుగునీటి కాలువను చూసిన ఆయన ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ ఎక్కువ ఎత్తులో ఉండటంపై ఆరా తీశారు. ఈ కారణంగానే రోడ్డు ఇరుకుగా మారడంతో పాటు వరద బౌద్ధనగర్‌ను ముంచుతోందని గుర్తించారు. తక్షణమే డ్రైనేజీ వ్యవస్థ మార్పు చేర్పులపై జీహెచ్ఎంసీ అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. కాగా గంగూబాయి కుంట ప్రాంతంలో 25 ఏళ్ల క్రితం చెరువు ఉండేదని, అక్కడ బతుకమ్మ ఆడేవారమని స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆ కుంటను కొంతమంది పూడ్చేసి ప్రైమ్ ఆసుపత్రికి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని - మిగతా3లో

# పోలవరం ఎత్తు తగ్గించాలి



- అమాయకులైన 2 లక్షల గిరిజన భూములు ముంపుకు గురవుతున్నాయి'
- జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ కింద 33 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- అత్యంత కష్టం కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీనీ నిలబెట్టింది
- భట్టి విక్రమార్క, గత ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పులు చేసింది
- ఆర్థికశాఖ మంత్రిగా భట్టివిక్రమార్క సమర్థవంతంగా గాడిలో పెట్టారు.
- ఖమ్మం జిల్లాలో నలుగురు మంత్రులు పర్యటన




## రాహుల్ గాంధీకి కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు!

- ఆరోపణలకు సంబంధించి డాక్యుమెంటరీ ఆధారాలను సమర్పించాలి
- మహదేవపుర నియోజకవర్గంలోనే నకిలీ ఎంట్రీలు, ఫేక్ అడ్రస్‌లు, ఒకే చోట రిజిస్ట్రేషన్ ద్వారా 1,00,250 ఓట్లు దొంగిలించారు
- ఈసీఐ డేటా ఆధారంగా 70 సంవత్సరాల ఓటరు శకున్ రాణి రెండుసార్లు ఓటు వేశారన్న రాహుల్ ఆరోపణలపై నోటీసుల్లో పేర్కొంది.
- సీఈవో కార్యాలయం ప్రాథమిక విచారణలో ఆమె ఒకేసారి మాత్రమే ఓటు వేసిందని పేర్కొంది

# సీఎం సీటుపై ఆశల పొంగులు

- మరోసారి తెరమీదికి ముఖ్యమంత్రి మార్పు
- ఎంతకాలం ఉన్నా మనోడైతే కాదన్న రాహుల్!?
- డిసెంబర్‌లోపు మార్పు ఖాయమంటూ చర్చ
- కీలక పరిణామాలతో ఆశావహుల హడావుడి
- తమ వెంట ఎంతమంది ఎమ్మెల్యేలున్నారని లెక్కలు
- నంబర్‌వన్ సీటుకు గురిపెట్టిన ఆ..నంబర్ నేత!



హైదరాబాద్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అనివార్యమనేది మరోసారి తెరమీదికొచ్చిందా? ప్రతిపక్ష నేత జోస్యం చెప్తున్నట్టు డిసెంబర్ లోపే మార్పు తథ్యమా? 'ఆయన ఎంతకాలం ఉన్నా మనోడైతే కాదు' అన్న ఆలోచనలో రాహుల్ గాంధీ ఉన్నారా? ఇటీవల డిన్నర్ పార్టీకి రాహుల్ గాంధీ అయనను పిలిచేందుకు అస్సలు ఇష్టపడలేదా? ఈసారి మార్పు తప్పదనే సంకేతాలు - మిగతా3లో

# బంగాళాఖాతంలో అల్పపీడనం!

- దంచికొట్టనున్న వానలు..!
- ఈ నెల 13 వరకు అల్పపీడనం ఏర్పడే అవకాశం
- ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాల
- ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ



# ట్రంప్‌కు ప్రధాని మోదీ కౌంటర్!

- ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఎంతో సమయం పట్టదంటూ స్పష్టం
- భారత్ మూడో ఆర్థిక శక్తి కాబోతుందంటూ
- రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ అనేవి భారత్ ఆర్థికంగా ఎదగడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి
- 'గత 11 ఏళ్లలో భారత ఆర్థికంగా బలోపేతమైంది
- 10వ స్థానం నుంచి 5 స్థానానికి వచ్చాం.



# వరదను కట్టడి చేద్దాం..

-మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి ఆ కుంట పూర్వాపరాలను పరిశీలించి చర్యలు చేపట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించారు.

**బాలుడి భుజంపై చేయి వేసి నడుస్తూ..**

బౌద్ధనగర్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఏడో తరగతి బాలుడు జశ్వంత్ వరద సమస్యను వివరించాడు. బస్తీలో మహిళలతో కలిసి నిలబడి ఉన్న జశ్వంత్‌ను పిలిచిన రేవంత్‌రెడ్డి వరద పరిస్థితిపై ఆరా తీశారు. ఆ బాలుడి భుజంపై చేయి వేసి కాలనీలో నడుచుకుంటూ వివరాలను తెలుసుకున్నారు. తాను ఏడో తరగతి చదువుతున్నానని, వర్షాకాలంలో చదువులకు దూరం అవుతున్నానని బాలుడు సీఎంకు తెలిపాడు. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీరు ఇంట్లోకి వచ్చి పుస్తకాలు తడిసిపోయాయని చెప్పాడు. దీంతో భవిష్యత్తులో వరద పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని బాలుడికి సీఎం హామీ ఇచ్చారు. మరోవైపు వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అమీర్‌పేట కార్పొరేటర్ కేతినేని సరళ.. సీఎంను కోరారు. స్థానిక డ్రైనేజీ వ్యవస్థ వివరాలను ఆమె వెల్లడించారు. ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ ప్రాంతం నుంచి వరద నీరు పెద్ద ఎత్తున వస్తోందని, లెవలింగ్ సరిగా లేకపోవడంతో వరద నీరు నాలాల్లోకి వెళ్లక కొన్ని బస్తీలు ముంపునకు గురవుతున్నాయని వివరించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్ఎంసీ, జల మండలి అధికారులు సీఎం వెంట ఉన్నారు.

**ట్రంక్ లైన్ అంటే ఏమిటి?**

హైదరాబాద్ మహానగర మురుగునీటి వ్యవస్థలో సుమారు 612 కిలోమీటర్ల మేర ప్రధాన సీవరేజీ ట్రంక్ లైన్ ఉండగా వాటికి అనుబంధంగా సుమారు 9,769 కిలోమీటర్ల వరకు మురుగు నీటి పైప్‌లైన్ విస్తరించి ఉంది. ఈ మొత్తం వ్యవస్థలో ట్రంక్ లైన్ కీలకం. చిన్న చిన్న పైపుల ద్వారా వచ్చే మురుగునీటిని భారీ పైపుల్లోకి మళ్ళించి వ్యర్థ జలాల శుద్ధి కేంద్రానికి లేదా మురుగు నీటిని వదిలే ప్రదేశానికి పంపించడాన్ని ట్రంక్ లైన్ వ్యవస్థగా పిలుస్తున్నారు. ట్రంక్ లైన్లు సాధారణంగా పెద్ద వ్యాసం (600 డయా (2.5 మీటర్లు)తో కూడిన పైపులను కలిగి ఉంటాయి. పెద్ద మొత్తంలో మురుగునీటిని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.




**మంచిగా చదువుకో అన్నారు..!**

జస్వంత్‌తో కలిసి కాలనీలో తిరుగుతున్న సీఎం రేవంత్ మా కాలనీలో నన్ను చూసిన ముఖ్యమంత్రి..'బాబు ఇక్కడ రా' అని పిలిచారు. 'నిన్న మీ ఇంటి దగ్గరకు వాటర్ వచ్చాయి కదా? ఎంత వచ్చాయి?' అని అడిగారు. నేను మునిగిపోయేంత వచ్చాయని చెప్పా. మీకు ఇంటికి ఏమైనా మరమ్మతులు కావాలా? అని అడిగితే..అవును సార్..గేట్లు పెట్టియ్యాలె సార్ అని అన్నా. పెట్టిస్తానన్న సీఎం..పుస్తకాలు తడిచాయా? అంటూ ఆరా తీశారు. 'మంచిగా చదువుకో.. మళ్లీ వాటర్ వస్తే నాకు ఫిర్యాదు చెయ్యి కవర్ చేసేస్తా..' అని హామీ ఇచ్చారు.

# సీఎం సీటుపై ఆశల పొంగులు..

-మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు అందుతున్నాయా? అవకాశం వస్తే అధిష్ఠానం ముందు సత్తా చాటాలని ఆ.. నంబర్ నేత అతార, పతారలు సిద్ధం చేసుకుంటున్నారా? కాలం కలిసి వస్తే సీఎం సీటుపై పాలు పొంగించాలని ఉబలాట పడుతున్నారా? అంటే కాంగ్రెస్ వర్గాలు 'అవును' అనే అంటున్నాయి. ఓవైపు బీజేపీ నేతలు డిసెంబర్ లోపు ముఖ్యమంత్రిని మార్చుతారని బహిరంగంగానే ప్రకటిచడం, మరోవైపు మార్పు అనివార్యం అనే సంకేతాలు ఢిల్లీ కాంగ్రెస్ వర్గాల నుంచి వస్తుండటంతో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు, వచ్చే అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు సీనియర్ కాంగ్రెస్ నేతలు కొందరు ఎవరి ప్రయత్నాలు వారు మొదలు పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. వీరిలో అగ్రకుల సామాజిక వర్గానికే చెందిన ఓ నేత సీనియర్లను సైతం తోసేసుకొని ముందుకు నడుస్తున్నట్టు కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రచారం జరుగుతున్నది. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా అటు పరిపాలన పరంగా గాని, ఇటు పార్టీ పరంగా గాని ఉత్సాహపూరిత వాతావరణం కనిపించడం లేదని ఏఐసీసీకి టీపీసీసీ నివేదించినట్టు తెలిసింది. హైడ్రా కూల్చివేతలతో మొదలైన కాంగ్రెస్ సర్కారు డ్యామేజీ.. బనకచర్లకు అనుకూల నిర్ణయంతో పాతాళానికి చేరిందని టీపీసీసీ ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. మరోవైపు ఆయన రెండు పడవల మీద కాలేసి ముందుకుపోతున్నాడని, ఎప్పుడు పుట్టి ముంచి జంప్ అవుతాడోనని ఢిల్లీలోని కాంగ్రెస్ వర్గాలు హెచ్చరించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. పొరుగు రాష్ట్ర సీఎం ప్రభావం తెలంగాణ సీఎం మీద ఎక్కువగా ఉన్నదని, ఆయన డైరెక్షన్ లోనే మోదీని అనుసరిస్తున్నారని, ఇంకా ఆయనను నమ్ముకుంటే ఏ క్షణంలోనైనా వెన్నుపోటు పొడిచే ప్రమాదం ఉన్నదని నిఘా వర్గాలు చెప్పినట్టు తెలిసింది. జాగ్రత్త పడకపోతే ఇబ్బందుల్లో పడుతామని, హైదరాబాద్ నుంచి ఢిల్లీ దూత పంపిస్తున్న నివేదికలు అదే అంశాన్ని స్పష్టం చేసినట్టు తెలిసింది.

**ఓన్ చేసుకోలేం కేసీ గారూ..**

ఇటీవల రాహుల్ గాంధీ ఇండియా కూటమికి ఇచ్చిన విందుకు పిచిలిన చిట్టచివరి గెస్టు తెలంగాణ రాష్ట్రానికి



చెందిన ముఖ్యనేతనే అని కాంగ్రెస్ వర్గాలు బహిరంగంగానే చెప్తున్నాయి. ఈ నెల 3న రాహుల్‌గాంధీ విందు కార్యక్రమం ఫిక్స్ కాగా 4న సాయంత్రం వరకు ఇండియా కూటమిలో ఉన్న ముఖ్యమంత్రులకు, కూటమిలోని పార్టీ కీలక నేతలకు ఆహ్వానాలు అందాయి. 5న సాయంత్రానికి కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు, ఏఐసీసీ నేతలకు, కాంగ్రెస్‌కు చెందిన ఇతర ప్రముఖులకు ఆహ్వానాలు అందినట్టు తెలిసింది. ఆయా తేదీల్లో తెలంగాణకు చెందిన నాయకుడు ఢిల్లీలో ఉన్నా రాహుల్‌గాంధీ మాత్రం విందుకు పిలవనట్టు తెలిసింది. ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మధ్యవర్తిత్వం చేసి ఆయనను కూడా విందుకు పిలవాలని అభ్యర్థించినట్టు సమాచారం. ఆయన అభ్యర్థనపై తీవ్రంగా స్పందించిన రాహుల్‌గాంధీ 'తెలంగాణలో ఏం జరుగుతున్నదో మీరు గమనిస్తున్నారా?' అని సూటిగా ప్రశ్నించినట్టు తెలిసింది. ఊహించని ప్రశ్నతో కంగుతిన్న ఏఐసీసీ కార్యదర్శి రాహుల్‌కు సర్దిచెప్పే ప్రయత్నం చేసినట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. 'తను ఎంతకాలం ఉన్నా మనవాడని ఓన్ చేసుకోలేం' అని చెప్తూ అయిష్టంగానే 'సరే పిలవండి' అని చెప్పినట్టు తెలిసింది.

**ఎవరి బలం ఎంత?**

ఢిల్లీ నుంచి వస్తున్న సంకేతాలన్నీ మార్పు అనివార్యమేనని చెప్తున్న నేపథ్యంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు అప్రమత్తమైనట్టు సమాచారం. సీఎం పదవి దకించుకునేందుకు ఇప్పటినుంచే లాబీయింగ్ మొదలుపెట్టినట్టు తెలిసింది. ఇటీవల ఓ సీనియర్ కాంగ్రెస్ నేత ఏఐసీసీ నేతకు టచ్‌లోకి వెళ్లగా పార్టీకి అతీతంగా, మీకు వ్యక్తిగతంగా ఎంత మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని అడిగినట్టు హస్తం పార్టీలో చర్చ నడుస్తున్నది. సీఎం సీటు మీద కన్నేసిన నేతలు తమకు మద్దతు తెలిపే ఎమ్మెల్యేలపై దృష్టి పెట్టినట్టు సమాచారం. పార్టీతో సంబంధం లేకుండా ఇప్పుడున్న ముఖ్యనేతకు కేవలం 8 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నదని, వీరిలో ఒక మంత్రి కూడా ఉంటారని పార్టీ నేతలు లెక్కలు కడుతున్నారు. సీఎం సీటు కోసం గతంలో పట్టుబట్టిన ఇద్దరు సీనియర్ నేతల్లో ఒకరు 20 పర్సెంట్ కమీషన్‌తో సెల్ఫ్ అవుట్ అయ్యారని, మరో సీనియర్ మంత్రికి కేవలం 4 నుంచి 5 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నట్టు గాంధీ భవన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**నంబర్ 1 కోసం ఆ.. నంబర్ నేత ప్రయత్నాలు**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో గెలిచింది. కంటోన్మెంట్ ఉప ఎన్నికతో మరో సీటు పెరిగింది. వీరిలో మూడింట ఒకటిన్నర వంతుల మంది ఎమ్మెల్యేలు ఆ..నంబర్ మంత్రి వైపు మొగ్గు చూపుతున్నారని, వీరిలో ఇద్దరు మంత్రులు కూడా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. దక్షిణ తెలంగాణలోని మూడు జిల్లాల ఎమ్మెల్యేలు ఆయనకు అనుకూలంగా ఉన్నట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మొత్తానికి ఆయనకు 21 నుంచి 25 మంది మద్దతుదారు ఎమ్మెల్యేలతో పాటు ఆర్థిక బలం తోడున్న సదరు నంబర్ మంత్రి కూడా సీఎం సీటుపై గురిపెట్టినట్టు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. అయితే ఆయనకు అధిష్ఠానం వద్ద చెప్పుకోదగిన బలం లేకపోవడంతో పొరుగు రాష్ట్రానికి చెందిన మహిళా నేత ద్వారా పావులు కదుపుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. తనకు సీఎం పదవిని అప్పగిస్తే ఢిల్లీకి కావాల్సింది ఇవ్వడానికి సిద్ధమేనన్న ప్రతిపాదన పంపినట్టు గాంధీ భవన్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## మహా నగరాన్ని వదలని వరుణుడు



హైదరాబాద్: మహా నగరాన్ని వరుణుడు పగబట్టినట్లే ఉన్నాడు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరం అతలాకుతలమవుతోంది. చినుకు చినుకుగా మొదలైన వాన.. భారీ వర్షంగా మారడంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాసేపు విరామం ఇచ్చి హమ్మయ్యా అనుకునేలోపే మళ్లీ నగరంలోని ఏదో మూలన భారీ వర్షం మొదలవుతోంది. శనివారం(ఆగస్టు 9వ తేదీ) రాత్రి సమయంలో నగరాన్ని భారీ వర్షం ముంచెత్తగా, ఆదివారం(ఆగస్టు 10వ తేదీ) మధ్యాహ్న సమయానికే మళ్లీ భారీ వర్షం మొదలైంది. ఉప్పల్, రామాంతపూర్, బోడుప్పల్‌లో భారీ వర్షం కురుస్తోంది. పీర్జాదిగూడ, మేడిపల్లి సహా పలు చోట్లు భారీ వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా ఉప్పల్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

# సృష్టి కేసులోకి ఈడీ ఎంట్రీ..

## వివరాలివ్వాలంటూ హైదరాబాద్ పోలీసులకు లేఖ

హైదరాబాద్: సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎంట్రీ ఇచ్చింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో కేసు వివరాలు ఇవ్వాలంటూ హైదరాబాద్ పోలీసులకు ఈడీ అధికారులు లేఖ రాశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో డాక్టర్ నమ్రత కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా ఆమె రూ. కోట్లు సంపాదించినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడినట్లు డాక్టర్ నమ్రతపై ఆరోపణలు ఉన్నాయి. సరోగసీ పేరుతో అక్రమంగా పిల్లల వ్యాపారం చేసినట్లు ఈడీ అనుమానాలు వ్యక్తం చేసింది. సుమారు రూ.40 కోట్ల మేర హవాలా రూపంలో లావాదేవీలు జరిగినట్లు అనుమానిస్తున్నారు. కాగా, విదేశాల్లో పెట్టుబడులు పెట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.




## బంగాళాఖాతంలో అల్పపీడనం..!

వాయువ్య బంగాళాఖాతంలో ఈ నెల 13 వరకు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచికొట్టాయి. అత్యధికంగా నిర్మల్ జిల్లా అక్కాపూర్ గ్రామంలో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది. అలాగే, సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో 9.1, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో 8.1 సెంటీమీటర్లు, వరంగల్ జిల్లా దుగ్గొండిలో 6.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని చెప్పింది. అలాగే, కుమ్రంభీం, పెద్దపల్లి, జగిత్యాల, భూపాలపల్లి, హన్మకొండ, సిద్దిపేట, వరంగల్, సంగారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.

మరికొన్ని చోట్ల మోస్తరు వర్షపాతం రికార్డయ్యింది. మరో వైపు రాగల వారం రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.

ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నల్గొండ, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు.. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది. శుక్ర, శనివార్లాలోనూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతాయని వాతావరణ కేంద్రం వివరించింది.

## పోలవరం ఎత్తు తగ్గించాలి.



ఖమ్మం: జిల్లాలోని మధిర మండలం వంగవీడు వద్ద వైరా నదిపై రూ. 630.30 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకంకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వాకాటి శ్రీహరి. శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో వారు ప్రసంగించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. 'నాగార్జున సాగర్ నీరు ద్వారా నే ఈ ప్రాంతం సస్యశ్యామలమైంది. మధిర, ఎర్రుపాలెం మండలాలు సాగర్ జోను- 3 నుండి జోన్ -2 గా మారింది. బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషివల్లే ఆగిపోయాయి. పోలవరం ఎత్తు తగ్గించాలి. అమాయకులైన 2 లక్షల గిరిజన భూములు ముంపుకు గురవుతున్నాయి' అని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. 'జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ కింద 33 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు. అత్యంత కష్టం కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీనీ నిలబెట్టింది భట్టి విక్రమార్క. గత ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పులు చేసింది. ఆర్థికశాఖ మంత్రిగా భట్టివిక్రమార్క సమర్థవంతంగా గాడిలో పెట్టారు. గత ప్రభుత్వం పదేళ్లల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసింది. అయినా పార్టీ చెక్కుచెదరలేదు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. బనకచర్ల ప్రాజెక్టుకు మేము పూర్తిగా వ్యతిరేకం. బనకచర్ల ప్రాజెక్టును కట్టనివ్వం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం, అవినీతి వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. పీసీ ఘోష్ కమిషన్ ఇదే చెప్పింది. కొన్ని వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగింది' అని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. 'జోన్- 3లో ఉన్న 33 వేల ఆయకట్టు జోన్ 2 గా మార్పు. గత ప్రభుత్వం పేద, అప్పుల తెలంగాణగా మార్చింది. మూడు విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మా ఇల్లు పంపిణి. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు. భూ సమస్యను భూ భారతి ద్వారా శ్వాసత పరిష్కారం'అని తన ప్రసంగంలో తెలిపారు మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ.. ' పేదోడి పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ. అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే జరుగుతుంది' అని స్పష్టం చేశారు.

## ఇది ఆర్డినరీ మెంబర్‌షిప్..
## 100 మంది చేరితేనే రూ. 100 మెంబర్‌షిప్..
## గువ్వల చేరికపై బీజేపీ అధ్యక్షుడి మాట ఇది..





హైదరాబాద్ : అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇవాళ భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు సమక్షంలో గువ్వల బీజేపీ గూటికి చేరారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజుకు రామ్‌చందర్ రావు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గువ్వల బాలరాజుకు బీజేపీ సభ్యత్వం అందజేశారు రామ్‌చందర్ రావు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఇది ఆర్డినరీ మెంబర్‌షిప్. గువ్వల బాలరాజు వెంట 100 మంది చేరితేనే ఆయనకు రూ. 100 మెంబర్‌షిప్ ఇస్తామని రామ్‌చందర్ రావు ప్రకటించారు. అంటే గువ్వల బాలరాజు వెంట ఇవాళ కనీసం ఓ వంద మంది కూడా బీజేపీలో చేరలేదని స్పష్టంగా స్వయానా రామ్‌చందర్ రావే ప్రకటించారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

# త్వరలో హైద్రాబాద్‌లో జనగాం తపన కవితా సంకలనం ఆవిష్కరణ

**జనగామ,ఆగస్టు 10 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

సామాజిక సృహను కవనంగా మలిచిన సాహితి సేద్యంలో విరబూసిన పరిమళం “జనగాం తపన కవితా సంకలనం హైకోర్టు న్యాయవాది రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య సంపాదకత్వంలో వెలువడనున్నది. పోరుగడ్డ జనగామ జిల్లాకు చెందిన 71 మంది సీనియర్ జూనియర్,వర్ధమాన కవులు, కవయిత్రుల కలాల నుండి జాలువారిన 100 కవిత,పాటలు 205 పేజీల్లో ముద్రించబడింది సంకలనంలోని సాహిత్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రముఖులు ఆచార్య మసన చెన్నప్ప, జస్టిస్ చంద్రకుమార్, డాక్టర్ బాణాల శ్రీనివాసరావు, డాక్టర్ తూర్పు మల్లారెడ్డి, జూలూరు గౌరిశంకర్, డాక్టర్ పి.పుల్లయ్య, డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య,కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి వారి వారి అభిప్రాయాలు అభినందనలు అందించారు. ఆకర్షణీయమైన ముఖచిత్రం వేసి హైద్రాబాద్ శ్రీ అరబిందో %ఒ% మదర్ ఆరా పబ్లికేషన్స్ ప్రచురించింది జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక సారథ్యంలో జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సొమనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, చిలుమోజు సాయికిరణ్, కొట్టె శ్రీలత సహా సంపాదకత్వంలో జనగాం తపన అక్షరం ఆయుధంగా మారి పుస్తకంగా రూపుదిద్దుకుంది. కవి డాక్టర్ వేముల సదానందం అక్షర దోషాలను సరిచేయడంలో కీలకపాత్ర పోషించారు. హైదరాబాద్ లో ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. రాజదాని ఉద్యమాల అడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయం అడ్డగా ఆవిష్కరణ చేయడానికి అన్ని ఎర్పాట్లు చేస్తున్నది. ఆవిష్కరణ అనంతరం జనగామ జిల్లా కేంద్రంలో “జనగాం తపన సంకలనం పరిచయసభ ఘనంగా నిర్వహించి కవులను సత్కరించడానికి ఐక్యవేదిక సిద్ధమౌతుంది. జనగామ జిల్లా కేంద్రంలోని






గణేష్ వాడలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో ఉగాది సందర్భంగా జరిగిన కవి,గాయక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య వేదికపై జనగామ కవుల సాహిత్య సువాసనలను సృజనను పసిగట్టి తపన పేరుతో పుస్తకం ప్రచురిస్తానని ప్రజల సమక్షంలో ఇచ్చిన హామిని నిలుపుకొవడం పట్ల స్థానిక కవులు హర్షం వ్యక్తం చేశారు. జనగాం తపన సాహితిలోకంలో ఒక మైలురాయిగా మారనుంది

## నీటి పన్ను బకాయిలపై ఆరా



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్**

బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆదివారం పట్టణంలోని అపార్ట్మెంట్లను తనిఖీ చేసి నీటి పన్ను బకాయిలపై ఆరా తీశారు. సకాలంలో పన్నులు చెల్లించని కనెక్షలను తక్షణమే కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందించడం, పైపులు లీకేజీలను తక్షణమే నివారించాలని సిబ్బందిని సూచించారు.

## ఈనెల 11వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్**



పల్నాడు జిల్లా కలెక్టరేట్లో ఈనెల 11వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందించి వాటి పరిష్కారానికి సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ వేదిక ముఖ్య ఉద్దేశం ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరిస్తామని అన్నారు

# కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్ధరహితం

## నెహ్రూ హాయంలోనే ఓట్ల చోరీ జరిగింది..

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**

ధర్మపురి ప్రతినిధి :- ఆగస్టు( 10 అస్త్రం)పెగడపెల్లి:గత ఎన్నికల్లో బీజేపీ ఓట్ల చోరికి పాల్పడిందని దానికి భారత ఎన్నికల సంఘం సహకరించిందని బీహార్ లో జరుగనున్న ఎన్నికల్లో ఓట్ల చోరికి పాల్పడి గెలవాలని చూస్తోందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు అర్ధరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొనారు.ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట బోగస్ ఓటర్లను ఏరివేసి ప్రజాస్వామ్య విలువలను కాపడానికి ప్రయత్నిస్తే ఓట్ల చోరీ జరిగింది అంటూ పార్లమెంటు సాక్షిగా ఎలాంటి ఆధారాలు లేకుండా విమర్శించడం సిగ్గుచేటని మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. అసలైన ఓట్ల చోరీ నెహ్రూ హాయంలోనే జరిగిందని రాజ్యాంగ పరిషత్ లోని పదిహేను మందికి పన్నెండు మంది సర్దార్ పటేల్ కు మద్దతు తెలియజేయగా ముగ్గురు గైర్హాజర్ అయితే జీరో ఓట్లు వచ్చిన నెహ్రూ ఓట్ల చోరికి పాల్పడి ప్రధానమంత్రి అయ్యారని ఎద్దేవాచేశారు.హిందువులను కులాల పేరుతో విడగొట్టి ముస్లింలను,క్రైస్తవులను మతం పేరుతో కూడగొట్టి వారి ఓట్లను కొల్లగొట్టి భారతదేశాన్ని మూడు ముక్కలు చేసి బిజెపి మతతత్వ పార్టీ అని ముద్ర వేసి మత రాజకీయాలు చేసేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి దేశంలో ఒక్క మతఘర్షణ జరిగినట్లు నిరూపించగలరా అని సవాల్



విసిరారు.బ్రిటీష్ వారిని తరిమికొట్టడంలో బీజేపీ,ఆరెస్సెస్ ల పాత్ర లేదని కాంగ్రెస్ నాయకులు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఆరెస్సెస్ లేకుంటే ఈశాన్య రాష్ట్రాలు పాకిస్థాన్ లో కలిసేవి అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని స్వాతంత్రానికి ముందు కాంగ్రెస్ అనేది రాజకీయ పార్టీ కాదని స్వాతంత్రం కోసం పోరాడే వ్యక్తుల సమూహం మాత్రమేనని అన్నారు.దేశ అభివృద్ధి ముక్త్ కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.నెహ్రూ,పటేల్,బోస్ ల చరిత్రను బీజేపీ కాలరాయలని చూస్తోందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు అర్ధరహితమని భగత్ సింగ్,బోస్,పటేల్ ల జయంతి,వర్ధంతి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఎందుకు దూరంగా ఉంటుందో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు..ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తూరి బాబు,సీనియర్ నాయకులు కడారి జనార్దన్, దళిత మోర్చా మండల అధ్యక్షులు తడగొండ శ్రీనివాస్,వనపర్తి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు..

## ‘టిడిపి బీసీలను చులకనగా చూస్తుంది’



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్**

చట్టసభల్లో సభ్యుడుగా ఉన్న తనకి రక్షణ లేదని వైసీపీ ఎమ్మెల్యే రమేష్ యాదవ్ మంగళగిరిలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ప్రతిపక్ష కార్యకర్తల పరిస్థితి మరి ఘోరంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలను చులకనగా చూస్తుందని ఆయన ఆరోపించారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించిన సరైన స్పందన లభించలేదని చట్టాన్ని కాపాడాల్సిన వారే నీరుగారుస్తున్నారని విమర్శించారు.

# ఉజ్జయిని మహంకాళి మాతకు ఘనంగా బోనాల సమర్పింపు

**జనగామ,ఆగస్టు 10 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

జనగామ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు స్థానిక గౌడ వాడ లోని శ్రీ మహంకాళి ఉజ్జయిని మాతకు డప్పు సప్పుల్లు మేళతాళాలు శివశక్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు ఈసందర్భంగా జనగామ పట్టణ గౌడ కుల పెద్ద పాముకుంట్ల మధుకర్ మాట్లాడుతూ గత 80 సంవత్సరాలుగా మాతాతలు తండ్రుల నుండి మహంకాళి మాతకు గౌడ కులస్తులు శ్రావణమాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉండి బోనాలు సమర్పించి ముక్కులు చెల్లిస్తారని కోరుకున్న కోరికలు తీర్చే చల్లని తల్లి మహంకాళి మాత అని అన్నారు.మహంకాళి మాత దేవాలయానికి ఎంతో చరిత్ర ఉన్నదని తెలిపారు.ఇటీవల కాలంలో గుడిని పునర్నిర్మాణం చేసి అమ్మవారి ప్రాణ ప్రతిష్ట నిర్వహించిన తర్వాత రోజువారిగా భక్తులు పెరిగారని ఎంతోమంది భక్తులు వచ్చి వారి యొక్క కోరికలు అమ్మవారి ముందు వెళ్లబుచ్చుకుంటారని వారి కోరికల్ని తీర్చే కొంగు బంగారం మాంకాళి మాత అని అమ్మవారి మహిమాణిత్యాన్ని తెలియజేశారు. అమ్మవారి చల్లని చూపుతో రాబోవు కాలంలో గౌడ కులస్తులు అలాగే పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నామని తెలిపారు పెద్ద ఎత్తున మహిళలు యువతి యువకులు పిల్లాపాపలు పాల్గొన్నారు అలాగే సాయంకాలం పోచమ్మ తల్లికి కూడా గౌడ కులస్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు మొక్కులు చెల్లించుకుంటారన్నారు

ఈకార్యక్రమంలో దూలం సత్తయ్య రంగు వీరస్వామి పాముకుంట్ల మధుకర్ పాముకుంట్ల కృష్ణమూర్తి బూడిది గోపి ఆలేటి నరేందర్ పాముకుంట్ల సుధాకర్ రంగు బిక్షపతి బూడిది నరసయ్య సురుగు మధు పాముకుంట్ల సుధాకర్ పాము కుంట్ల రమణ బూడిది చంద్రశేఖర్ కసాబు శ్రీనివాస్ బూడిది సత్యనారాయణ పాము కుంట్ల మధు (పడమటి)బండపల్లి సోమేశ్వర్ పాముకుంట్ల సురేష్ బూడిది రాజేశ్వర్ చీకట్ల నవీన్ రంగు లక్ష్మణ్ శ్యామ్ పాముకుంట్ల జగదీష్ రంగు శ్రీధర్ రంగు ప్రవీణ్ బత్తిని నరసింహులు చీకట్ల శ్రీధర్ కసాబు రమేష్ బూడిది ప్రశాంత్ సురుగు సతీష్ దూలం మహేష్ పాముకుంట్ల సందీప్ బూడిది రాజు బూడిది సంపత్ పాముకుంట్ల మణిదీప్ దేవాలయ కమిటీ మెంబర్



మెతుకు తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జన్మదిన వేడుకలు

**జనగామ,ఆగస్టు 10 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**



ఈరోజు తిప్పారపు రాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని వివిధ ప్రాంతంలో రోడ్ సైడ్ జీవిస్తున్న నిరాశ్రయులకు అల్పాహారం అందించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు ని అభినందించిన జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న తిప్పారపు రాజకుమార్ కి జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచనలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా విలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు అభాగ్యులకు అండగా వారి ఆకలి తీర్చడమే లక్ష్యంగా వస్త్ర దానం అన్నదానం రక్తదానం సామాజిక సేవా కార్యక్రమాల్లో మాతో భాగస్వాములు అవుతున్న టీం సభ్యులకు దాతలకు శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

# అంతర్జాతీయ కరాటేలో షాద్‌నగర్ బుడోఖాన్ విద్యార్థుల ప్రతిభ

**అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన యాదవ్ బుడోఖాన్ కరాటే విద్యార్థులు**

**కర్ణాటక షిమోగాలో రెండు రోజుల పాటు కరాటే పోటీలు**

**యాదవ బుడోకాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ ను అభినందించిన నిర్వాహకులు**

**బంగారు వెండి మరియు రజత పతకాలు సాధించిన విద్యార్థులు**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్




కర్ణాటక షిమోగో నెహ్రూ ఇండోర్ స్టేడియంలో మౌలే షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో షాద్ నగర్ కు చెందిన యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. రెండు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో 7 బంగారు, 1 వెండి, 5 రజత పతకాలు సాధించారని, యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ తెలిపారు. ఈ పోటీల్లో బద్రి నారాయణ, హరీష్, గోకుల్ నందన్, రిషికేష్, వియన్, వెదన్స్, దేవ్ మదేశ్, ఇమ్మానుల్, హరికృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ అందుకున్నారు. అంతర్జాతీయ కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులు,యాదవ బుడోకాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ ను కర్ణాటక మాజీ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఈశ్వరప్ప, ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషనల్ మినిస్టర్ బంగారప్ప, ఎంపీ రాఘవేంద్ర, ఎమ్మెల్యే చిన్న బసప్ప, చీఫ్ ఇన్స్ట్రక్టర్ షోటోకాన్ వరల్డ్ కరాటే ఫౌండర్ మౌలే, సినీ నటుడు సుమన్, నిర్వాహకుడు వినోద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ వినయ్ కుమార్ మరియు హర్షిక తదితరులు పాల్గొన్నారు..

# గాత్రమే గంధర్వమై.. గానమే ఆనందమై..

**కళా సరస్వతి ముంగిట గీత మాలికలు..**

**మురిపించి, మైమరిపించిన జూనియర్ ఘంటసాల బాలకామేశ్వరరావు..**

**శ్రీ సరస్వతి కళాపీఠం ఆధ్వర్యంలో కార్యక్రమం..**

**ఆద్యంతం ఆహ్లాదం పంచిన గాయనీ గాయకులు..**

**"ప్రికాస ఆడిటోరియం"లో అతిథుల అభినందనల వెల్లువ..**

**రాజధాని వేదికగా సంగీత విభావరి**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్



గానం.. హృదయ ధ్యానంలా పని చేస్తుంది.. మధుర భావాలను మదిలో నింపుతుంది.. అందమైన జ్ఞాపకాలతో ఆడిస్తుంది.. ముచ్చటైన గీతాలతో మురిపిస్తుంది.. చల్లని వెన్నెలలో జోల పాట పాడుతుంది.. భక్తి పారవశ్యంతో పెను నిద్దుర వదిలిస్తుంది.. పాటకు ఉన్న ప్రత్యేకత ఇది.. మనసులో ఉన్న ఏ భావాన్ని అయినా అద్భుతంగా రాసిన కవులు మనకు ఉన్నారు.. వాటిని అత్యద్భుతంగా స్వరకల్పన చేసిన సంగీత సామ్రాట్ లు ఉన్నారు.. అత్యంత మధురంగా వాటిని ఆలపించి హృదయాన్ని దోచిన గాయకులు ఉన్నారు.. ఈ కళాకారుల సమిష్టి కృషిగా పురుడుపోసుకున్న సినీ పాట నేటికీ ప్రతి హృదయానికి బాటగా.. బాసటగా నిలుస్తుంది.. అలాంటి పాటలను వర్తమాన గాయకులు తమ గాత్రం ద్వారా మరోసారి పాడి శ్రోతలను మైమరిపించారు.. ఈ పాట విని మైమరిచిన శ్రోతలు అభినందన వర్షం కురిపించారు. హైదరాబాదులోని కూకట్ పల్లిలో గల "ప్రికాస ఆడిటోరియం" ఇందుకు వేదికగా మారింది. వర్తమాన కళాకారులను ప్రోత్సహించే హైదరాబాద్, విజయవాడలకు చెందిన శ్రీ సరస్వతి కళాపీఠం ఈ గానామృతాన్ని అందించింది. కార్యక్రమం వివరాల్లోకి వెళితే..

**పాటల పల్లకిలో..**

అలనాటి మధురమైన ఆణిముత్యము లాంటి పాటలతో వేదిక మురిసింది.. వర్ధమాన గాయకుల గాన ప్రతిభతో వెన్నెల జల్లు కురిసింది. మది ఊయల లూగి.. అన్న పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గాన గంధర్వుడు, ఘంటసాల మానస పుత్రుడుగా పేరుపొందిన జి. బాలకామేశ్వరరావు (జూనియర్ ఘంటసాల) పాడిన పాటలు ఎంతగానో అలరించాయి. సాక్షాత్తు ఘంటసాల వెంకటేశ్వరరావు వేదికనెక్కి పాడుతున్నట్లుగా అనిపించింది. అదేవిధంగా షాద్ నగర్ జర్నలిస్ట్, కళాకారుడు కెపి అనేక పాటలను పాడి అలరించారు. విశిష్ట అతిథులుగా జ్యోతిష్య విదుషీమణి ప్రసన్న, మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకులు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, ముఖ్య అతిథులుగా సీనియర్ అడ్వకేట్, విజయవాడ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మినేని భావనారాయణ, సినీ నటుడు టార్జాన్ లక్ష్మీనారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళా పీఠం వ్యవస్థాపకులు రోజా వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈల కోకిలగా మన్ననలు అందుకున్న రోజా మధిర, సుస్వర గాన సరస్వతి కొమ్మినేని రత్న కుమారి, మరో గాన సరస్వతి సినీ కథానాయకుడు నటభూషణ శోభన్ బాబు కోడలు రమణిహరి నిర్వహకులుగా వ్యవహరించారు.

**పల్లవించవా నా గొంతులో..**

పల్లవించవా నా గొంతులో.. పల్లవి కావా నా పాటలో.. అంటూ ఆనాటి మధుర గాయకులను తలుచుకుంటూ నేటి వర్ధమాన గాయకులు తమ పాటలతో పరవశాన్ని కలిగించారు. విన్నవారికి మరపురాని అనుభూతులను మిగిల్చారు. సంగీత విభాగాన్ని అద్భుతంగా నిర్వహించిన సుదర్శన్ ఆధ్వర్యంలో జూనియర్ ఘంటసాల బాలకామేశ్వరరావు, రోజా, రమణి, రత్న కుమారి జర్నలిస్ట్ కేపీలతో పాటు ప్రణయ్, సబిత, చిరంజీవి, రామకృష్ణ చారి, రిటైర్డ్ ఎస్ఐ లాలయ్య, భీం, తదితరులు తమ గానామృతాన్ని పంచిపెట్టారు. చక్కని భావాలతో, అర్థవంతమైన అర్థాలతో, చైతన్య పరిచే సందేశాలతో, హృదయాన్ని మీటే ప్రేమ భావంతో, చక్కిలిగింతలు పెట్టే సరసాలతో ..సరదాలతో సాగిన పాటలు తేనెల తేటలుగా అందరికీ రుచులు పంచాయి. అలనాటి పాటల ప్రాధాన్యతను మరోసారి పెంచాయి. ఈ సందర్భంగా కళాపీఠం నిర్వాహకులు గాయకులను, అతిథులను ఘనంగా సత్కరించారు. పంచామృతం లాంటి పాటలను అందించిన ప్రతి ఒక్కరిని అభినందించారు. బాలకామేశ్వరరావు పాడిన ప్రతి పాట చప్పట్లు కేరింతలు కొట్టించింది.

**సాధనతోనే చక్కని పాట..**

**కొమ్మినేని భావనారాయణ, విజయవాడ సీనియర్ అడ్వకేట్**

సాధన ద్వారానే చక్కని పాటలు ఆవిష్కరిస్తాయని సీనియర్ అడ్వకేట్, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొమ్మినేని భావనారాయణ అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ యూట్యూబ్ ద్వారా ఇప్పటికీ చాలామంది పాత పాటలను వీక్షిస్తూ మధురానందాన్ని పొందుతున్నారని గుర్తు చేశారు. అలనాటి పాటలను పాడి అలరించాలంటే కఠినమైన సాధన ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. తన శ్రీమతి రత్నకుమారి కూడా అద్భుతమైన పాటలను పాడే దిశగా నిరంతర సాధనతో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.

**పాటకు ప్రాణం పోయాలి..బాల కామేశ్వరరావు, జూనియర్ ఘంటసాల**

అలనాటి గాయకులు ఎన్నో మధురమైన పాటలను అద్భుతమైన రీతిలో పాడి అలరించారని, అలాంటి పాటలను చక్కగా పాడగలగాలంటే సాధన అవసరమని జూనియర్ ఘంటసాల బాల కామేశ్వరరావు అన్నారు. మంచి పాటలు ఎన్నో మన తెలుగు భాషలో ఉన్నాయని, వాటికి చెడ్డపేరు తేకుండా చూడాలని సూచించారు. వర్ధమాన గాయకులు ముందు ఆ పాటల మీద మక్కువ పెంచుకొని ఆసక్తిని ఏర్పరచుకోవాలన్నారు. పాటను ఇష్టంగా పాడినప్పుడే అది ఎదుటివారిని అలరిస్తుందని పేర్కొన్నారు. సంగీతం నేర్చుకోవడం ద్వారా పాటను తప్పులు లేకుండా పాడగలమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు.

**ఎంతోమందికి అవకాశం రోజా వేణుగోపాల్**

సరస్వతి కళా పీఠాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది వర్ధమాన గాయకులకు తాము అవకాశం కల్పించగలిగామని రోజా వేణుగోపాల్ దంపతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పాడే అవకాశం కల్పించి మధురమైన పాటలను జనాల్లోకి తీసుకువెళ్లడం, గాయకులను కూడా భవిష్యత్తు వైపు నడిపించడం తమకు ఎంతగానో సంతృప్తినిస్తుందని అన్నారు. తమ వద్ద పాటలు పాడిన ఎంతోమంది ప్రొఫెషనల్ సింగర్లుగా మారారని తెలిపారు. ప్రతి ఒక్కరిలోని ప్రతిభను వెలికి తీసి మధురమైన గీతాల ద్వారా వారికి గుర్తింపు తేవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. బాలకామేశ్వరరావు లాంటి గొప్ప వ్యక్తులు ఈ కార్యక్రమానికి రావడం తమకు ఎంతో సంతోషం ఇచ్చిందని అన్నారు.

**ఆనాటి ఆణిముత్యాలను మరవద్దు**

**మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి**

ఆనాడు సినీ పరిశ్రమలో ఎందరో మేధావులు కలమ్మ తల్లి ముద్దుబిడ్డలుగా ఎన్నో సంగీత సాహిత్య మధుర గొంతుకలను అద్భుతాలుగా ఆవిష్కరించారని అలాంటి ఆణిముత్యాలను వర్ధమాన గాయని గాయకులు ఎప్పటికీ మరువకూడదని వాటిని ప్రేక్షకులకు నిరంతరం అందిస్తూ ఉండాలని మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి విజయలక్ష్మి సూచించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన విజయలక్ష్మి మాట్లాడుతూ.. శ్రీ కళాసరస్వతి పీఠం ద్వారా నూతన గాయనీ గాయకులకు అవకాశాలు కల్పిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినసొంపుగా గీతాలను అందిస్తున్నందుకు సంస్థ నిర్వాహకురాలు మధిర రోజా తదితరులను అభినందించారు.

**మరపురాని జ్ఞాపకం జర్నలిస్ట్ కేపీ**

తెలుగు పాటకు ప్రాణం పోసి, పాత పాటల సొగసులను నేటి తరాలకు పరిచయం చేసే ఒక చక్కని కార్యక్రమంలో భాగస్వామిని అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని జర్నలిస్టు కేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా 11 పాటలు పాడే అవకాశం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా ఇంకా పెరగాలని ఆయన ఆకాంక్షించారు. వర్ధమాన గాయకులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్న సరస్వతి కళా పీఠం నిర్వాహకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి మంచి కార్యక్రమాలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..

## పోచమ్మ తల్లి ఆలయంలో కల్యాణం బోనాల సందడి



జనగామ,ఆగస్టు 10 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

జనగామ జిల్లా అంబేద్కర్ నగర్ 14వ వార్డు టిఎన్జిఓ కాలనీలోని పోచమ్మ తల్లి దేవాలయంలో ఆగస్టు 10న పండుగ వాతావరణం నెలకొంది. రాజు నరసయ్య దంపతులు, విజయ్ పాల్ రెడ్డి దంపతులు దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ దంపతులు కల్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు.

దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి బాటలో నడుస్తూ మరియు ఎమ్మెల్యే స్ఫూర్తి తో ఇలాంటి సేవలు మరి ఎన్నో ముందు ఉన్న రోజులలో చేస్తాను అన్నారు. ఈ ప్రత్యేక రోజు సందర్భంగా జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ తరపున దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ రూ.10,116 చెక్కును ఆలయానికి విరాళంగా అందించారు 14వ వార్డు ప్రజలందరూ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, అమ్మవారి దర్శనం తీసుకొని, ఆశీర్వాదాలు పొందారు. ఆనందం, భక్తి, సంబరాలతో ఆలయం కిక్కిరిసింది.

## పుంజారి శివశంకర్ 96వ జయంతి సందర్భంగా బీసీ సేన నివాళులు

**బీసీ సేనజిల్లెడు చౌదరిగుడా మండల మహిళ అధ్యక్షురాలు జయ శ్రీకాంత్**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్




పుంజారి శివశంకర్ 96వ జయంతి సందర్భంగా బీసీ సేన నివాళులు అర్పించించారు.ఈ సందర్భంగా బీసీ సేనజిల్లెడు చౌదరిగుడా మండల మహిళ అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ మాట్లాడుతూ పుంజాల శివ శంకర్ 1929 ఆగస్ట్ 10న తెలంగాణా రాష్ట్రంలోని మామిడిపల్లి (రంగారెడ్డి జిల్లా)లో జన్మించారు. పుంజాల శివ శంకర్ భారత రాజకీయాల్లో ఒక వినూత్న రాజకీయ నాయకుడిగా, స్వీయంగా తయారైన వ్యక్తిగా తేనాలి, కుల, సామాజిక సమతుల్యత కంటే గౌరవాకాంక్షతో అనేక చర్యలతో గుర్తింపు పొందారు. కార్యక్రమాల నేత, న్యాయ వ్యవస్థలో సమానత్వాన్ని ప్రచారం చేసిన మరియు జనాభారత సేవకు నియమించిన నాయకురాలు.

**అంతేకాకుండా బీసీల కోసం పుంజాల శివ శంకర్ కృషి**

రిజర్వేషన్ల బలోపేతం 1980లలో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఉండగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు విస్తరించడానికి మద్దతు ఇచ్చారు. న్యాయవ్యవస్థలో ప్రతినిధిత్వం 1981లో న్యాయమూర్తులకు ప్రసంగిస్తూ, ఉన్నత న్యాయస్థానాల్లో పై కులాల ఆధిపత్యం ఉందని, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎక్కువ అవకాశం ఇవ్వాలని బహిరంగంగా చెప్పి చరిత్రాత్మకంగా నిలిచారు. పార్లమెంటులో బీసీ సమస్యలు బీసీల సంక్షేమం, విద్యా వేతనాలు, గ్రామీణ అభివృద్ధి అంశాలను పదేపదే లేవనెత్తి, బీసీ ప్రాధాన్యం ఉన్న నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేశారు.ఇలాంటి వ్యక్తి మన జిల్లా వాసి అయినందుకు అందరం ఎంతో గర్వపడాల్సిన విషయం అని పేర్కొన్నారు..

## పండగకు వెళ్లారు...పని కానిచ్చారు..

**షాద్ నగర్ పట్టణంలో రతన్ కాలనీలో చోరి..**



సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రతన్ కాలనీలో దొంగతనం జరిగింది. మహేశ్వరం మండలం మాణిక్యమగుడ గ్రామానికి చెందిన అంకం వనజ, తమ ఇద్దరు కూతుర్లతో కలిసి ఈ కాలనీలో నివాసముంటున్నారు ఐదు రోజుల క్రితం పెద్ద కూతురి ఘట్‌కేసర్‌లోని బోనాల పండుగకు వెళ్లిన సందర్భంగా ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించిన దొంగలు, గడ్డపారతో తాళం విరగగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు.ఇంటి సామాన్లను చిందరవందరగా వేసి, ఐదు లక్షల రూపాయల నగదు, లాప్‌టాప్, ఒక సెల్‌ఫోన్‌ను దోచుకెళ్లినట్లు బాధితురాలు అంకం వనజ పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, క్లూస్ టీంతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని వారు ప్రజలకు సూచించారు..

# దళిత బందు పథకంలో దళారుల హవా

పట్టించుకోని ఉన్నత అధికారులు,ఆగం అవుతున్న దళితబందు లబ్ధిదారులు ...
దోచుకున్నోనికి దోచుకున్నంత , దళారులకు అధికారుల పూర్తి సహకారం .
నీకెంత నాకెంత అనే ధోరణిలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఎగబడి దోచుకుంటున్న దళారులు , అధికారులు
అవుతున్న హుజురాబాద్ నియోజకవర్గ దళితబందు లబ్ధిదారులు .
ఇంత జరుగుతున్న పట్టించుకోని జిల్లా కలెక్టర్ , ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్.
స్పెషల్ ఆఫీసర్లను నియమించినా లబ్దిదారుల నుంచి ఆగని వసూళ్లు .
దళితబంధు రెండో విడుత కోసం హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వం పైన కొట్లాడి,
ఉద్యమాలు చేసి దక్కించుకున్న పథకంలో చివరికి దళారులచేతులో మోసపోతున్న దళిత బందు లబ్ధిదారులు .
దళిత బందు పథకం పైన జిల్లా కలెక్టర్ ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు .
కొటేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూళ్లు , కొటేషన్లు ఇస్తున్న వారిని ఎంక్వయిరీ చేయని అధికారులు .

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి :హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్

తెలంగాణ రాష్ట్రము లో దళితుల జీవితాల్లలో వెలుగులు నిపలనే ఉద్దేశం తో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక గొప్ప పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది మొదటి విడత నియోజకవర్గం లో విడుదల చేసినారు . రెండో విడతలో భాగంగా ఇంకో 4 నుంచి 5 వెల మంది లబ్ధిదారులకు ఎన్నికల కోడ్ వాళ్ళ ఆగిపోయింది .దానిని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయినతరువాత తేదీ : 23 మే 2025 న విడుదలకు శ్రీకారం చుట్టినారు . మీరు రిలీస్ చేసిన ఆర్డర్ లో ప్రత్యేకంగా క్లస్టర్ ఆఫీసర్ మరియు స్పెషల్ ఆఫీసర్ లను నియోజకవర్గంలో అన్ని మండలాలకు మరియు మున్సిపాల్టీలకు నియమించి ప్రతి యొక్క యూనిట్ వెరిఫై చేసి వాటి స్టేటస్ అవి పాక్షికంగా పెట్టిన యూనిట్ల అయిన కూడా వెరిఫై చేసి గ్రౌండింగ్ స్టేటస్ చెప్పాలి అని క్లియర్ గా ఆదేశాలు జారీ అయినాయి.మరి అలాంటప్పుడు ప్రతి ఒక్క యూనిట్కు ప్రతి స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపీడీఓ వెళ్లి ప్రతి ఒక్క యూనిట్ను క్షుణ్ణంగా పరిశీలించి మరీ సంతకం పెట్టాలి. మరి ఈ విధమైన అవలంబన ప్రతి ఒక్క స్పెషల్ ఆఫీసర్ చేస్తున్నారా అంటే లేదు .స్పెషల్ ఆఫీసర్కి ఇచ్చినటువంటి ఆర్డర్స్ ను తూచా తప్పకుండా పాటిస్తున్నారా అంటే లేదు. అసలు జిల్లా కలెక్టర్ గా మీరు ఇచ్చినటువంటి ఆదేశాలను సదరు స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీఓ లు పాటిస్తున్నారా అంటే లేదు అసలు దళిత బంధు రెండో విడత కు సంబంధించిన యూనిట్లు ఏ రకంగా ఉండాలి ఐదు లక్షల రూపాయల సామాను మొత్తం కలిగి ఉండాలా లేదా??పాక్షికంగా కొంత సామాను ఉన్న పర్వాలేదా?? లేదా లక్ష రూపాయల సామాన్ ఉండాలా, 2 లక్షల సామానుండాలా, 3 లక్షల సామాన్లు ఉండాలా 4 లక్షల సామాన్లు ఉండాల ఏంటి అనే విషయం ఒక స్పష్టమైన గైడ్లైన్ లేని ఇటువంటి సందర్భంలో హుజురాబాద్ నియోజకవర్గంలోనే మండల ఎంపీడీఓ లు సంతకాలు ఎలా పెట్టారు . ఒకవేళ సంతకాలు పెడితే వాళ్ళ యూనిట్ స్టేటస్ ని



ఎంపీడీఓ లు ఏమని దళిత బంధు యాప్ లో అప్లోడ్ చేస్తున్నారు . అసలు అందరూ స్పెషల్ ఆఫీసర్లు అన్ని యూనిట్లు విసిట్ చేస్తున్నారా? అంటే అస్సలు లేదు . దళిత బందు ముసుగులో అక్రమంగా ప్రభుత్వ ప్రజా ధనాన్ని కోట్ల రూపాయలను దోచుకుంటున్న దళారులను , వీరికి సహకరిస్తున్న అధికారులను మీరు నియమించినన స్పెషల్ ఆఫీసర్లతో . నిజమైన లబ్ధిదారులకు దళిత బందు పథకం అందేవిధంగా దళారుల ఉచ్చులో పడి మోసపోయిన లబ్దిదారులకు న్యాయం చేకూర్చాలని దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని లబ్ధిదారులు కోరుతున్నారు .

**దళారుల హంగామా !!**

దళారులతో కుమ్మక్కవుతున్న అధికారులు , పైసలు ఇస్తే గాని ముందుకు కదలని ఫైళ్లు కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టుగా ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకంలో లబ్ధిదారుల కంటే దళారులే లాభ పడుతున్నారు. 2021 సంవత్సరంలో బై ఎలక్షన్ సమయంలో హుజురాబాద్ నియోజకవర్గం లో సుమారు 18 వేల కుటుంబాలకు గ్రౌండింగ్ పద్ధతిలో వాహనాలు తీసుకున్న వారికి పది లక్షల రూపాయలు వ్యాపార పద్ధతిలో దుకాణాలు పెట్టుకున్న వారికి మొదటి విడతగా ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఇలా సుమారుగా 15000 కుటుంబాలకు దళిత బంధు డబ్బులు రాగా మిగిలిన 3000 కుటుంబాలకు రెండో విడత నిధులు విడుదల చేయడంలో కొంత జాప్యం చేయడం జరిగింది. ఆ మధ్యకాలంలో 2023 వ సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికలు రాగా ఎలక్షన్ కోడ్ వలన రెండో విడత నిధులు ఆగడం జరిగింది. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక దళిత బంధు రెండో విడతను కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని పట్టించుకోకపోవడంతో దళిత బంధు సాధన సమితిగా హుజురాబాద్ నియోజకవర్గం లో ఏర్పడి అనేక పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు, చేసి అధికారులకు నాయకులకు వినతి పత్రాలు సమర్పించగా రెండో ఏడత నిధులను విడుదల చేస్తున్నట్టు జీవో విడుదల చేశారు. జీవో విడుదల అయినప్పటి నుంచి మళ్లీ తిరమీదికి దళారి దందా బయటికి వచ్చింది. 4,90,000 రెండో విడతగా మంజూరు చేయాల్సి ఉండగా, మధ్యవర్తిగా దళారి ఏర్పడి అధికారులకు లంచాలు ఇస్తూ దళితులను మభ్యపెడుతూ మళ్లీ ఎలక్షన్ కోడ్ వస్తే డబ్బులు ఆగిపోతాయని తొందరగా నిధులు మంజూరు కావాలంటే లక్ష నుండి రెండు లక్షల వరకు ఖర్చు అవుతాయని మిగిలిన డబ్బులు తెచ్చి ఇస్తామని తొందరలోనే డబ్బులు విడుదలవుతాయని ఎటువంటి ఎంక్వయిరీలు లేకుండా చేసిస్తామని ఇలా ఎన్నో మాటలు చెప్పుకొస్తూ వారి స్వలాభం కోసం దళిత బందు నిధులను వ్యర్థం చేస్తున్నారు. దళితుల అభ్యున్నతి కోసం వారి జీవితాలు బాగుపడడం కోసం పనులు చేసుకొని బ్రతకాల్సిన వారిని డబ్బుల ఆశ చూపి ఈ దళారులు దళితుల నుండి కావలసిన ధ్రువపత్రాలను తీసుకొని వారే ఆఫీసులలో పత్రాలు సమర్పిస్తూ వాటి విడుదల నిమిత్తం అధికారులకు లంచాలు అలవాటు చేసి ఇస్తూనే ఈ పనులు జరిగిస్తున్నారు. వ్యాపారం చేసుకునే వారికి డబ్బులు ఆశ చూపి ఇలా వారిని అసమర్థులుగా చేయడంలో ఈ దళారులు ముఖ్య పాత్ర వహిస్తున్నారు. ఈ దళారులపై అధికారులు నిఘా ఉంచి తగు చర్యలు తీసుకునేలా చూడాలని దళారుల నుండి వారిని తప్పించాలని హుజురాబాద్ నియోజకవర్గంలో జోరుగా చర్చ సాగుతుంది.

## ప్రేమ అనురాగాలకు ప్రతీక రాఖీ పండుగ

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమకు సూచకంగా సోదరి కట్టే రాఖీ పండుగ యొక్క ప్రాధాన్య విశేషం అన్నారు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు ప్రేమతో కట్టేదే రాఖీ అన్నారు. రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్లి రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేస్తారన్నారు. రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇచ్చి అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారన్నారు. శ్రీమహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షా బంధం కట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుందన్నారు. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఉందన్నారు.

## వీవర్స్ కాలనీ 11,12 వార్డుల యువకులకు క్రికెట్ టోర్నమెంట్




జనగామ,ఆగస్టు 10 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక


జనగామ జిల్లా 12వార్డ్ మాజీ కౌన్సిలర్ గుఱ్ఱం భూలక్ష్మి నాగరాజు 2008 సంవత్సరం నుండి గత 16 సంవత్సరాలుగా మన కాలనీ యువకులకు స్వాతంత్ర్య మరియు గణతంత్ర దినోత్సవాల వేడుకలకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు అదే విధంగా ఈ సంవత్సరం కూడా వారి ఆధ్వర్యంలో మన వీవర్స్ కాలనీ 11,12 వార్డుల యువకులకు రాబోయే15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఈ రోజు కూడా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ 11,12 వార్డ్ అధ్యక్షులు చిదురాల గణేష్ ఎనగందుల క్రిష్ణ యూత్ అధ్యక్షులు గుఱ్ఱం ఉపేందర్ మరియు సీనియర్ నాయకులు చిదురాల వెంకటయ్య బేతి వెంకటేష్,కాముని వేణు.కుడికాల సత్యనారాయణ. ఎనగందుల యాదగిరి.కాముని నర్సింహులు కొండ మల్లికార్జున్. కాముని మహేందర్ ఎనగందుల ప్రభాకర్ బొల్లం ఉదయ్.బిట్ల అరుణ్.గార్దస్ చంద్రశేఖర్. బిట్ల శంకర్. మంగలపెల్లి శ్రీకాంత్.మాచర్ల శ్రీకాంత్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది

## కమలాపూర్ మండలంలోని పలు కుటుంబాల పరామర్శ

**అకాల మరణ కుటుంబాలను పరామర్శించిన మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఝాన్సీ రాణి**

సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం బచ్చల శ్రీకాంత్





కమలాపూర్ మండలంలో గూడూరు గ్రామానికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండపాక మనీష్ సోదరుడైన, కొండపాక మహేష్ గుండెపోటుతో అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ పరామర్శించనైనది. అలాగే ఉప్పల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మారేపల్లి సత్యపాల్ సోదరుడు మారేపల్లి జయంత్ అకాల మరణం చెందగా కుటుంబాన్ని మరియు కమలాపూర్ మండల కేంద్రంలో బ్రెయిన్ ట్యూమర్ తో మరణించిన పుల్ల రవీందర్ కుటుంబాన్ని, వంగపెల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన %వీ=రూ% మాజీ మండల అధ్యక్షులు పోడేటి రాజు కుటుంబాలను ఝాన్సీరాణి రవీందర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపనైనది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ ,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక చంద్రమౌళి, పుల్ల శోభన్, పుల్ల వినోద్, పుల్ల సునీల్, కొండపాక రాజు, వెంగళ శివానందం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ విస్తృత స్థాయి సమావేశం




ధర్మపురి ప్రతినిధి:- (ఆగస్టు10)

అస్త్రం మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఎండపల్లి మండలం 1)పాతగూడూర్ 2) సూరారం గ్రామాలలో భారాస పార్టీ జెండా ఎగురవేసి పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటీసీ ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలను సాధించే దిశగా ఐకమత్యంగా ఉంటూ.. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన మండలంలో అన్ని స్థానాలను కైవసం చేసుకునే ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ...తులం బంగారం మొదలుకొని రాజీవ్ యువ వికాసం వరకు వైపల్యాలను ఇంటింటికి చెప్తూ గతంలో భారాస ప్రభుత్వం మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారు చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను వివరిస్తూ పార్టీ బలోపేతానికి ఏకతాటిగా కంకణబద్ధులై పనిచేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## వివాహ వేడుకలలో పాల్గొన సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి

సామాన్యుడి అస్త్రం ఆగష్టు 10 తలకొండపల్లి ప్రతినిధి



సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ వెంకట రెడ్డి గారి కుమారుని వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి మరియు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వారితోపాటు ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, డి సి సి అధికార ప్రతినిధి గూడూరి శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీకృష్ణ, మైనార్టీ మండల అధ్యక్షులు ఆరిఫ్, మాజీ ఉపసర్పంచ్ నరేందర్, గణేష్ న్యాయవాది, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాలరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇది ప్రజాపాలన కాదు ప్రజలను దోపిడీ చేసే పాలన....

**పెంచిన బస్సు చార్జీలు వెంటనే తగ్గించాలి....**

**పేద మధ్య తరగతి జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం....**

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్...**




సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

రాఖీ పండుగ సందర్భంగా షాద్నగర్ బస్టాండ్ లో రద్దీగా కనబడుతున్న జనం ఇదే అదునుగా భావించినటువంటి ప్రభుత్వం టికెట్ రేటు పై 50 శాతం పెంచి పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై భారం చూపుతుంది. ఒకపక్క కూలీ చేసుకుంటే కానీ గడవ లేని జీవితాలు ప్రభుత్వాలేమో ఈ విధంగా వాళ్ల దగ్గర నుండి పండగలను ఆదునుగా చేస్కుకొని దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి కాబట్టి వెంటనే పెంచినటువంటి బస్సు చార్జీలను తగ్గించాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం.జనాలతో బస్టాండ్ ఫుల్లు బస్సులు మాత్రం నిల్లు ప్రజల ఇబ్బందులను అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉచిత బస్సు పతకం పజలకు ఒక శాపంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలకులను సూటిగా ప్రశ్నిస్తున్నారు.పండగ వేళల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన ప్రభుత్వం.. కనీస సౌకర్యాలు కల్పించడం లో పూర్తిగా విఫలం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేసారు... పండగ సమయాల్లో చార్జీలు పెంచే విషయం లో ఉన్న శ్రద్ధ కనీసం ప్రజల సౌకర్యార్థం బస్సులను పెంచక పోగా ఉన్న వాటిలో తగ్గించటం చాలా బాధాకరం... గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని తొమ్మిది సంవత్సరాల ఆరు నెలలు పాలించి తెలంగాణ ఆర్టీసీని అప్పుల ఉబిలో కి నెట్టేసింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పతకం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని అదొగతి పాలు చేస్తున్నారు.తెలంగాణ ఆర్టీసీ లో డ్రైవర్ లు లేక కండక్టర్లు లేక సమయానికి బస్సులు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.ఉచిత బస్సు పతకం... లేకున్నా డబ్బులు పెట్టి టికెట్ తీసుకొని అయినా సరే సమయానికి వెళ్లే విదంగా ప్రభుత్వం బస్సులను పెంచాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, శివ, వినయ్ తదితరులు పాల్గొన్నారు....

# 24 గంటల్లోనే దొంగతనం కేసును ఛేదించి నిందితుడి అరెస్ట్

**సొత్తును స్వాధీనం చేసుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు**

**సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ పిలుపు**

సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 10




వివరాల్లోకి వెళితే రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన ఒక దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని, దొంగిలించబడిన పూర్తిగా సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు తేది 08-08-2025న రామకృష్ణాపూర్‌లోని పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య, తన నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు. అదే రోజు రాత్రి 11:00 గంటల సమయంలో నిద్రకు ఉపక్రమించగా, మరుసటి రోజు ఉదయం (09-08-2025) 03:00 గంటలకు లేచి చూసేసరికి, బ్యాగులో ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ఈ కేసు యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్., (డీఐజీ) ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేశారు మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్ శ్రీమతి లలిత తమ సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తేది 10-08-2025న అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నారూ అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి. విచారణలో నిందితుడు తేది 09-08-2025న పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపాడు. పూర్వ నేర చరిత్ర: నిందితుడిపై గతంలో (05) కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. పోలీసులు నిందితుడి వద్ద నుండి పూర్తి సొత్తు అయిన 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు ప్రతి ఇంటికి సీసీ కెమెరా తప్పనిసరి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఈ సందర్భంగా ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ ఈ కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించింది. నేరాల నియంత్రణలో నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయి. ప్రజలు తమ నివాస గృహాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి ఇది మీ భద్రతకే కాక సమాజ భద్రతకు కూడా దోహదపడుతుంది సీసీ కెమెరాలు దొంగలకు నిరోధకంగా పనిచేస్తాయి మరియు నేరం జరిగినప్పుడు అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయి. ప్రజలందరూ పోలీసులకు సహకరించి తమ పరిసరాలను సురక్షితంగా మార్చుకోవాలి అని ఆయన ప్రజలను కోరారు కేసును 24 గంటల్లో ఛేదించి అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ సీసీఎస్ ఎస్ఐ లు మధుసూదన్ లలిత హెడ్ కానిస్టేబుళ్ళు హేమ సుందర్ సత్తయ్య మరియు సిబ్బంది జంగు రాము రాజేశ్వర్ రావు వెంకటేష్ రాకేష్ మహేష్ సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్ శ్రీనివాస్‌లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు

## నర్సారెడ్డిని అరెస్ట్ చేయాలని కమిషన్‌ను ఆశ్రయించిన దళిత బహుజన సంఘాలు



కాంగ్రెస్ పార్టీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ పైన కులం పేరుతొ దూషిస్తూ దాడిచేసిన మాజీ %మీూా% నర్సారెడ్డి ని అరెస్ట్ చేయాలని రాష్ట్ర %ూజ ూ% కమీషన్ చైర్మన్ బక్కి వెంకయ్యని ఆదివారం రోజున భూంపల్లి లోని తన నివాసంలో దళిత బహుజన సంఘాలు కలిసి వినతి పత్రం సమర్పించాయి. ఈనెల 3 తారీకున గజ్వే ల్ పట్టణంలో జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ హైమావతి గార్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ %ూజ% సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ పై అదే పార్టీకి చెందిన మాజీ %మీూా% తూముకుంట నర్సారెడ్డి కులం పేరుతో దూసిస్తూ దాడి చేయడం జరిగిందని, నర్సారెడ్డి పై గజ్వేల్ పోలీసులు %ూజ ూ% అట్రాసిటీ కేసు నమోదు చేసారని ఐన ఇప్పటి వరకు నిందితుడు నర్సారెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేయడం లేదని వారు కమీషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే జిల్లా %జూ%, మరియు %ూజూ% గార్లతో మాట్లాడిన చైర్మన్ సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న నిందితుడి పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. వెంటనే జరిగిన సంఘటన పై విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జరీ చేసారు. ఈ కార్యక్రమం లో %ణదీఖీ% జాతీయ కార్యదర్శి శంకర్, %వీ౯ూ% నాయకులు పొన్నాల కుమార్ , ముత్రాతి కృష్ణ, జగదేవపూర్ రాజు, రమేష్, అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ నర్సింగారావు, %చీూఖ×% జిల్లా కార్యదర్శి భాను చందు, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటి హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా దాట్ల శ్రీనివాస్ ఏకగ్రీవం

జమ్మికుంట

సమాచార హక్కు చట్టం హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గా వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన దాట్ల శ్రీనివాస్ నీ నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ ప్రజలు కులాలు ప్రవేశించేందుకు మరియు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వాన్ని ఇబ్బందాల ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజనాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది ముఖ్యంగా శివ శక్తి మరియు అసూ శక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజల గృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు మరియు వారి సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది ఈ సందర్భంగా తన నియామకం పట్ల దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను అంకితం గా ఉపయోగించుకుంటానని తెలిపారు అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి, రాష్ట్ర అధ్యక్షులు సురా స్రవంతికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అఖిల్ పాశ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

సామాన్యుడు అస్త్రం వలిగొండ మండలం ఆగస్టు 10



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గౌరవ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అప్రోచ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి,మాజీ సర్పంచులు వంగాల బిక్షపతి గౌడ్, కాసుల కృష్ణ, కొంతం శ్రీనివాస్, గంగారం రమేష్, రామహరి, బిఆర్ఎస్ మండల ఆర్గనైజర్ కాసుల పెద్దులు రమేష్, ఎంపీటీసీలు మోటే నరసింహ, చేగురి గోపాల్, నాయకులు కొండూరు వెంకటేష్, గంగా దారి ఆశయ్య కాటేపల్లి వెంకులు, ఈతప్ప మల్లేష్,యూత్ అధ్యక్షులు పల్సం రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెల్లి శాంతి కుమార్, మన్నె ప్రకాష్ రెడ్డి,కల్లెం మారయ్య, పైళ్ల మల్లారెడ్డి, పబ్బు స్వామి, సోమనబోయిన రమేష్, ఐటి పాముల సత్యనారాయణ, సోలిపురం దేవేందర్ రెడ్డి, పోలేపాక బిక్షపతి,పబ్బు వెంకటరమణ, పోలెపాక సత్యనారాయణ, నాన్న మాల ఉప్పలయ్య, మల్లం కిష్టయ్య, చెవ్వ వెంకటేష్, మల్లం నరేష్, కడవేరు యాదగిరి, ,గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగే లింగస్వామి, నరసింహారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, దుబ్బ నరేష్,బుగ్గ మల్లేశం, కాశమాల శేఖర్, కందారపు సురేష్, మర్రి వెంకన్న, ఉలిపే పాండు, బత్తిని శేఖర్, బల్గురి నరేష్ రెడ్డి,,కోనపూరి శ్రీశైలం, ఆలకుంట్ల రాజు,కొమురయ్య, పల్లెర్ల రామచందర్, నరేందర్ రెడ్డి, పిట్టల కుమార్, బూడిద పాపయ్య, గట్టు పాపయ్య, గోపగోని నవీన్, బూడిద స్వామి, పల్లె శ్రీశైలం, చేగూరి నరసింహ బొల్లారం జాంగిర్, శంకర్ రెడ్డి, ఉక్కుర్తి యాదయ్య, బరిశెట్టి పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మతంతో సంబంధం లేకుండా దళితులకు ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలి

**ఆగస్టు 10న బ్లాక్ డే పాటించిన డిఎస్ఎం**

జనగామ,ఆగస్టు 10 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

దళిత క్రైస్తవుల మత స్వేచ్ఛను హరించిన ఆగస్టు 10వ తేదీని బ్లాక్ డే పాటిస్తున్నట్లు దళిత సాలిడారిటీ మూవ్ మెంట్ (డిఎస్ఎం) అధ్యక్షుడు వలిగొండ విజయరాజు అన్నారు. పంతొమ్మిది వందల యాభై ఆగస్టు పదవ తారీఖున తీసుకు వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా దళిత క్రైస్తవుల హక్కులు కాలరాయ బడ్డవని, దళితులు మతం మారితే ఎస్సీ రిజర్వేషన్ వర్తించదని చెపుతున్న రాష్ట్రపతి ఉత్తర్వు అగ్రవర్ణాల కుట్ర అని మండిపడ్డారు. అప్పటి రాష్ట్రపతి ఉత్తర్వులు దళితుల హక్కులను కాలరాసిందని వెంటనే ఆ ఉత్తర్వును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిఎస్ఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిరసన దినంగా పాటించారు. మతంతో సంబంధం లేకుండా దళితులకు ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు పాలమాకుల జితేందర్, జంగా శ్రీకాంత్, జిల్లా నాయకుడు బి.నాగేష్. ఎర్ర ఇస్సాక్, డి.దయాకర్, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల బెల్టు షాపులు దందా






**కెమెరాకు చిక్కిన వైనం**

**మండలం లో జోరుగా బెల్టు షాపులు**

**ప్రభుత్వ ఆదేశాలు పక్కదారి**

అడ్డ తీగల మండలం ..సామాన్యుడు అస్త్రం

మండలం లో శ్రీ విజయ ఆదిత్య వైన్ షాప్ నుండి గత కొంతకాలంగా విచ్చలవిడిగా అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులకి జోరుగా మద్యం సరఫరా జరుగుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవో ప్రకారం ఎటువంటి అనుమతులు లేకపోయినా ఆదిత్య వైన్ షాప్ నుండి మాత్రం మండల మొత్తం బెల్ట్ షాపులకు సరఫరా అవుతుంది. ఇంత జరుగుతున్న రంపచోడవరం ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం కొసమెరుపు. ఒక్కొక్క వ్యక్తికి మూడు బాటిల్ కన్నా ఎక్కువ ఇవ్వకూడదని కానీ అడ్డతీగల వైన్ షాప్ లో ప్రభుత్వ ఆదేశాలు ధిక్కరించి అక్రమంగా బెల్ట్ షాపులకి మధ్య అమ్మకాలు జరుగుతున్నాయి.. అయినా సంబంధించిన శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం గమనాహరం.

**అక్రమ మద్యానికి స్పందన కరువు**

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మద్యం జోరుగా బెల్టులకు తరలిస్తున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలు దారితీస్తుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ విజయ ఆదిత్య వైన్ షాప్ పైన సంబంధించిన శాఖ అధికారులు ఐదు లక్షల కేసు నమోదు చేస్తారా చూసి చూడనట్టు వ్యవహరిస్తారా అనేది తర్వాత భాగంలో చూద్దాం

## స్వాతి, రమ్య భక్తిపూర్వకంగా బోనం సమర్పణ

జనగామ,ఆగస్టు 10 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక




జనగామ పట్టణంలో బోనాల జాతర భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది పట్టణంలోని వివిధ దేవాలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు రంగురంగుల బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు స్వాతి మరియు రమ్య భక్తిపూర్వకంగా అలంకరించిన బోనం తీసుకెళ్లి పోచమ్మ తల్లి అమ్మవారికి సమర్పించారు సంప్రదాయ వేషధారణలో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది మహిళలు, బాలికలు, యువతులు పాల్గొన్న ఈ బోనాల ఊరేగింపుతో పట్టణం భక్తి కీర్తనలతో మార్మోగింది పోలీసుల ప్రత్యేక భద్రతా ఏర్పాట్ల మధ్య, సాంప్రదాయ తాళపత్రం, గజ్జెల సవ్వడులు, డప్పుల నాదం, హారతులతో జాతర వైభవంగా కొనసాగింది.

అస్త్రం




## పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ రెడీనా? క్లాప్ బోర్డుతో ఉస్తాద్ భగత్ సింగ్ మేకర్స్ స్టన్నింగ్ వార్త

పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ షూటింగ్స్‌పై ఫోకస్ పెట్టాడని తెలిసిందే. ప్రస్తుతం హరిహరవీరమల్లు పార్టు 2, ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ ఈ స్టార్ యాక్టర్ లైన్‌లో ఉన్నాయి. వీటిలో మోస్ట్ అఎయిటెడ్ ప్రాజెక్టు ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. అయితే కార్మిక సంఘాల వేతనాల పెంపు డిమాండ్స్‌తో షూటింగ్స్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమాల అప్‌డేట్స్ విషయంలో నిరాశలో ఉన్న మూవీ లవర్స్, అభిమానులకు అదిరిపోయే న్యూస్ షేర్ చేశారు మేకర్స్. బిగ్ స్క్రీన్స్‌పై అందరి ప్రశంసలు, చప్పట్లు అందుకోవడానికి క్లాప్ బోర్డు షాట్స్‌ను తొలగిస్తున్నాం. ఉస్తాద్ భగత్ సింగ్ ఎడిటింగ్ జెట్ స్పీడులో కొనసాగుతోంది. హరీష్ శంకర్ మీ అందరికి విజువల్ ఫీస్ట్‌లా అనిపించేలా పవర్ స్టార్‌ను నయా అవతార్‌లో చూపించబోతున్నాడు.. అంటూ క్లాప్ బోర్డు స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఇప్పుడీ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నాకీలక పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ స్టైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి.



## ఏలుమలై నుంచి ఎమోషనల్ టచ్‌తో మంగ్లీ కాపాడు దేవా సాంగ్



హీరోయిన్ రక్షిత సోదరుడు రాన్నా హీరోగా డెబ్యూ ఇస్తోన్న చిత్రం ఏలుమలై ప్రియాంక ఆచార్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. పునీత్ రంగస్వామి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ నుంచి ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి కాపాడు దేవా సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. పాపులర్ సింగర్ మంగ్లీ వాయిస్‌తో సాగుతున్న ఈ పాటను కాసర్ల శ్యామ్ రాశారు. డి ఇమ్మాన్ కంపోజిషన్‌లో మంగ్లీ పాడిన ఈ సాంగ్ హీరోహీరోయిన్ల మధ్య సాగే ట్రాక్‌తో ఎమోషనల్‌గా సాగుతోంది. సినిమా ఎలా ఉండబోతుందనే థీమ్‌ను పాట ద్వారా హింట్ ఇచ్చేసి సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. కర్ణాటక, తమిళనాడు సరిహద్దులోని చామరాజనగర్, సేలం, ఈరోడ్ లాంటి ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో ఒకేసారి రిలీజ్ కానుంది. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నరసింహ నాయక్ సమర్పణలో తరుణ్ సుధీర్ క్రియేషన్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు.


## బీచ్‌లో హాట్‌గా, స్టైలిష్‌గా డీజే టిల్లు భామ.. ఇంతకీ ఎక్కడికెళ్లిందబ్బా..?

డీజే టిల్లు సినిమాలో రాధికా పాత్రతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది నేహా శెట్టి. ఈ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి చివరగా విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటించింది. కాగా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌ను పక్కన పెట్టేసి సరదాగా షికారు చేసే పనిలో పడింది టిల్లు భామ. సముద్ర తీరంలో విహరిస్తూ బీచ్ అందాలను ఆస్వాదిస్తూ సేద తీరుతుంది. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనే కదా మీ డౌటు. ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రదేశం మాల్దీవులకు వెళ్లింది నేహాశెట్టి. బీచ్‌లో బికినీలో ఓ వైపు ఎంజాయ్ చేస్తూనే.. మరోవైపు స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో మెరిసింది. ఇప్పుడీ స్టిల్స్, వీడియోలు నెట్టింట రౌండప్ చేస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తర్వాత మరే సినిమాకు సైన్ చేయలేదు.

## రివ్యూస్ బాగుంటేనే సినిమా చూడండి: పరదా డైరెక్టర్

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో వస్తోన్న లేడీ ఓరియంటెడ్ చిత్రం ‘పరదా’. ఈ సినిమాకు ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీని విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ నిర్మించారు. తాజాగా హైదరాబాద్‌లో ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఈవెంట్‌కు హాజరైన దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఆసక్తికర కామెంట్స్ చేశారు. సినిమా రివ్యూలు నచ్చితేనే పరదా మూవీ చూడాలని అన్నారు. ఈ చిత్రంలో దర్శన రాజేంద్రన్, సంగీత ముఖ్య పాత్రలు పోషించారు. ప్రవీణ్ మాట్లాడుతూ.. ‘నా రెండు సినిమాలు శుభం, సినిమా బండి ఒక జోనర్ చిత్రాలు. కానీ ఈ సినిమా నాకు పర్సనల్‌గా బిగ్ స్కేల్ ఫిల్మ్. వీడు చిన్న సినిమాలు చేస్తు బతికేస్తాడులే అందరు అనుకుంటారు. కానీ ముగ్గురు స్టార్స్‌తో పక్కా కమర్షియల్ సినిమా తీశా. ఈ చిత్రానికి మంచి పేరు తప్పకుండా వస్తుంది. కానీ పేరు ముఖ్యం కాదు.. డబ్బులు రావాలి. ఇలా జరిగితే ఇలాంటి కంటెంట్ సినిమాలు తీసేందుకు నిర్మాతలు రెడీగా ఉన్నారు. అనుపమకు ఇదొక పెద్ద సోలో ఫిల్మ్. అనుష్కకు అరుంధతిలాగే అనుపమకు కూడా ఒక్క ఛాన్స్ ఇవ్వండి. ఇది తనకు చాలా ఫేవరేట్ మూవీ. థియేటర్లకు వెళ్లి సినిమా చూడండి. రివ్యూలు బాగుంటేనే మా చిత్రాన్ని చూడండి. ఇది నా ఛాలెంజ్’ అంటూ మాట్లాడారు. కాగా.. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 22న థియేటర్లలో సందడి చేయనుంది.








## ఈసారి బిగ్‌బాస్‌నే మార్చేశారట.. ‘డబుల్ హౌస్.. డబుల్ డోస్’ సీజన్-9 ప్రోమో..

హైదరాబాద్: ‘ఎప్పుడైనా పాత సిలబస్‌తో కొత్త ఎగ్జామ్ రాస్తావా’ అంటూ వెన్నెల కిషోర్‌ను ప్రశ్నిస్తున్నారు నాగార్జున ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న తెలుగు రియాల్టీ షో ‘బిగ్‌బాస్’. ఇప్పటివరకూ 8 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా స్పెషల్ ప్రచార చిత్రాన్ని విడుదల చేసింది. ఇందులో వెన్నెల కిషోర్ హౌస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమవగా, సీజన్9లో నాగార్జున చెప్పిన కండీషన్స్ విని ఆయన ఆశ్చర్యపోయారు. ‘ఈసారి డబుల్ హౌస్.. డబుల్ డోస్’ అంటూ సీజన్‌పై ఆసక్తిని పెంచారు. అంతేకాదు, ‘బిగ్‌బాస్‌నే మార్చేశా’ అంటూ నాగార్జున ట్విస్ట్ ఇచ్చారు. సెలబ్రిటీలతో పాటు, సామాన్యులకు ఈసారి పెద్ద పీట వేయబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే సీజన్9 బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బీసీ రిజర్వేషన్‌లకు కాంగ్రెస్ బీజేపీలు వ్యతిరేకం

**దేశం లో 43 ఏండ్ల పాటు బీసీ లకు రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుకున్న కాంగ్రెస్ బీజేపీ లు**

**బీఎస్పీ ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం**

**బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం**

సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:




దేశం లో రాష్ట్రములో బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ బీజేపీ లు వ్యతిరేకం అని,43 ఏండ్లపాటు దేశం లో బీసీలకు రిజర్వేషన్ లు అమలు కాకుండా కాంగ్రెస్ బీజేపీ లు కుట్ర చేశాయని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు నిజామాబాదు జిల్లా కేంద్రం లో ని పార్టీ కార్యాలయం లో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడరు. బీఎస్పీ ద్వారా మాత్రమే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రం లో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కి ముఖ్య అతిథి గా హాజరైనారు. నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి నారు. మహాపురుషుల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అసెంబ్లీ ల వారీగా రివ్యూ చేశారు. ప్రతి అసెంబ్లీ నుండి హాజరైన వారు వారి వారి రిపోర్ట్ ఇచ్చారు. అనంతరం అయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటం వల్ల బహుజనులకు హక్కులు లభించాయి అన్నారు. రాష్ట్రము లో బీసీ కుల గణన చేసి 56% బీసీ ల జనాభా అని చెప్పి 42% రిజర్వేషన్ లు ప్రకటించిన ముక్యమంత్రి కి బీసీ రిజర్వేషన్ ల పట్ల చిత్త శుద్ధి లేదన్నారు . నాడు బీఎస్పీ పోరాటం పోరాటం వలన మండల్ కమిషన్ అమలు అయిందని అన్నారు. మండల్ కమిషన్ ని అడ్డుకోవడానికి బీజేపీ ఏబీవీపీ విద్యార్థులకు నిప్పు పెట్టి బీసీ రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన చేసిందని గుర్తు చేశారు. బీజేపీ రాజ్యాంగ రద్దు కోసం కుట్ర చేస్తుందని అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం బహుజనులకు రాజ్యాధికారం కోసం ప్రజలు అందరూ బెహన్ జీ మాయావతి గారి నాయకత్వం లో పని చేయాలని అన్నారు. బీసీ లకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, బీసీ లకు స్థానిక సంస్థల్లో జనాభా దమాషా న రిజర్వేషన్ లు కల్పించాలని అయన డిమాండ్ చేశారు. బీఎస్పీ ని గ్రామ స్థాయి లో బలోపేతం చేసి, కమిటీ లలో యువకులకు బీసీ లకు బీఎస్పీ వల్లనే రాజ్యాంగం రక్షించబడుతుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ బహుజనులు రాజ్యాధికారం సాధించక పోతే శాశ్వత బానిసలుగా మారిపోతారని అన్నారు. పార్టీ ని బూత్ కమిటీ ల వరకు నిర్మించాలని అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్ , రాష్ట్ర కార్యవర్గసభ్యులునీరడి ఈశ్వర్ జిల్లా అధ్యక్షులు సింగిడి పాండు అసెంబ్లీ ఇంచార్జిలు నీరడి రవి, యన్. శంకర్, యన్.లక్సమాన్, అసెంబ్లీ నాయకులు సెక్టార్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# నాయిని యాదగిరిని పరామర్శించిన మైనంపల్లి హనుమంత్ రావు



రాష్ట్ర కార్యదర్శి, గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్,%వీరా% నాయిని యాదగిరి మరియు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ కోశాధికారి నాయిని తిరుపతి గార్ల మాతృ మూర్తి నిన్న మరణించిన విషయాన్ని తెలుసుకుని శోకసంద్రంలో మునిగిన వారిని మరియు వారి కుటుంబాన్నీ గజ్వేల్ పట్టణంలోని వారి నివాసంలో కలిసి వారిని ఓదార్చి దైర్యం చెప్పిన గౌరవనీయులు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు వారి వెంట మాజీ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి, మెదక్ జిల్లా %ణజజ% అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు,%ూజజ% మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ ఇక్బాల్, సిద్ధిపేట జిల్లా %ూజ% విభాగం అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్,సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు మన్నే కృపానందం, చెట్టిపల్లి అనిల్ రెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు హనుమండ్ల నాగరాజు నేత, మండల అధ్యక్షులు యెర్ల రాజశేఖర్ రెడ్డి,,ఉపాధ్యక్షులు బాలయ్యగారి రాజు గౌడ్,మంగీనపల్లి మహేష్,నాయకులు మహమ్మద్ ఫరూఖ్ జానీ, ఆత్మా కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, నాయకులు మహమ్మద్ నదీమ్, పంజాల రవి గౌడ్, సమీర్ ఈర్షద్, జమీర్, అనిల్, సాయి కుమార్, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి




ఖమ్మం: మ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు రెండవ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా, మున్నేరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు. కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి జరిగిందని అన్నారు. మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపి కు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు. బనకచర్ల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్రూంలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు. వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. చేస్తున్నామని అన్నారు. వైద్య , విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు. లినీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్ జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, వైరా నదిలో 120 రోజులలో 4 టీఎంసీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూప కల్పన చేశామని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుంద గత పాలకులు చేసిన అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని, అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని

## అన్ని రంగాల్లో ఈడబ్ల్యూఎస్ అమలు చేయాలి

**ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి**



సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:

ఈ డబ్ల్యూ ఎస్ ను అన్ని రంగాల్లో అమలు చేయాలని ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజామాబాద్ లో విలేకర్లతో మాట్లాడారు. అగ్రవర్ణాల పేదల బతుకులు మారేదెప్పుడు, ప్రభుత్వాలు మారిన మా అగ్రవర్ణ పేదల బతుకులు మరలే. పేరుకే గొప్పగా పిలవబడే జాతులు అగ్రవర్ణ ప్రజలు. మా పరిస్థితి రోజు రోజు కి అన్ని రకాలుగా దిగజారిపోతోంది అన్యాయం అయిపోతున్న బతుకులు మావి. ఈ రోజుల్లో మా అగ్రవర్ణాల ప్రజలకి అడుగడుగున అవమానాలు అన్యాయాలు తప్ప మాకు ఒరిగింది ఏమి లేదు. రిజర్వేషన్ లేక ఉద్యోగం ఉపాధి అవకాశాలు లేక మా యువతి యువకులు బతుకులు ఆగం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన %జుబొ% కూడా రాష్ట్ర లో పూర్తి స్థాయిలో అన్ని ప్రభుత్వ రంగ ఉద్యగాలలో రిజర్వేషన్ ను పాటించటం లేదు. కింది స్థాయిలో కూడా %జుబొ% సర్టిఫికెట్ ఇవ్వడం లో చాలా జాప్యం జరుగుతున్నది. అసలు రాష్ట్రంలో దేశంలో అగ్రవర్ణాలు ఉన్నట్టా లేనట్టా ఈ ప్రభుత్వాలు నిర్ణయం చేయాలి. ఉంటే మాకోసం ఇప్పటివరకు అగ్రవర్ణాల పేదల కోసం ఏం చేశాయో ఇక ముందు ఏం చేస్తారో చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి సంఘం నాయకులు బ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ కొలవి అనిల్ కుమార్, అశోక్, కోవూరి జగన్, ఆర్ యుగంధర్, జోషి క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.

## చలో హన్మకొండ ఉద్యమకారులకు పిలుపు

**ఉద్యమకారుడా చలో హనుమకొండ**

**ఉద్యమకారుల ఫోరం హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నకిర్త రాజు**


సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం బచ్చల శ్రీకాంత్



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల వంగపల్లి గ్రామానికి చెందిన నకిర్త రాజు హుజరాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రేపు 11.8. 2025న ఉదయం 10 గంటలకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ వేయి స్తంభాల గుడి నుండి ఏకశిలా పార్క్ జయశంకర్ విగ్రహం వరకు హనుమకొండలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ పాదయాత్రకు హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఉద్యమకారుడు హాజరు కాగలరని మీరు చేసినటువంటి పోరాటంలో భాగంగా ఉద్యమంలో పాల్గొనాలని విన్నవిస్తూ అందరూ రేపు హనుమకొండకు రాగలరని పిలుపునిచ్చారు

## ఘనంగా బోనాల పండుగ

జనగామ,ఆగస్టు 10 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక





జనగామ పట్టణంలో ఆదివారం బోనాల పండుగ కన్నుల పండుగ జరిగింది. బోనాల పండుగను పురస్కరించుకొని ప్రతి గడప నుంచి ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకువచ్చిన మహిళలు అమ్మవారి దేవాలయంలో బోనం సమర్పించారు, జనగామ మధ్యలో ఉన్న బొడ్రాయి తల్లి దేవాలయంలో మొదలై పోచమ్మ తల్లి మహంకాళి దేవాలయం, అమ్మ బావి ఉప్పలమ్మ తల్లి దేవాలయం, భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించారు. జనగామ ప్రజలందరినీ పిల్లాపాపను చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ బోనాలు అమ్మవారికి సమర్పించారు

## తలకొండపల్లి మండలం వెంకట్రావ్ పేట్ లో ఘనంగా మాజీ ఎంపీపీ అల్లుడు కృష్ణ జన్మదిన వేడుకలు

**ప్రతి యువత వారి వారి జన్మదినం సందర్భంగా నాలుగు మొక్కలు నాటాలి: కృష్ణ**

-సామాన్యుడి అస్త్రం ఆగష్టు 10 తలకొండపల్లి మండల ప్రతినిధి





తలకొండపల్లి మండల మాజి ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు అల్లుడు గుర్జిగల్ల కృష్ణ జన్మదిన వేడుకలు బామ్మర్ది డప్పు ప్రదీప్ ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. తన జన్మదినం సందర్భంగా గుర్జిగల్ల కృష్ణ మాట్లాడుతూ.. ప్రతి యువత చెడు అలవాట్లకి దూరంగా ఉండాలి, వారి వారి జన్మదినం సందర్భంగా నాలుగు మొక్కలు నాటాలి అని అన్నారు ప్రతి యువత పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతుగ కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలే రామస్వామి, కొప్పు విజేందర్, పోలే కిరణ్, మిన్నాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.